29-04-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఏదైనా సహనం చేయాల్సి వచ్చినా, ఈ అంతిమ జన్మలో పవిత్రంగా తప్పకుండా అవ్వాలి, తండ్రికి పవిత్రత యొక్క సహాయమే కావాలి"

ప్రశ్న:- అంతిమ దృశ్యము ఏముంటుంది? దానిని అర్థం చేసుకోవడానికి మంచి విశాల బుద్ధి కావాలి?

జవాబు:- అంతిమ దృశ్యం ఏమిటంటే, అందరూ తిరిగి వెళ్ళడము... రాముడు వెళ్ళాడు, రావణుడు వెళ్ళాడు... అని అంటారు. ఇకపోతే సృష్టిని శుభ్రం చేసేవారు, కొత్త ప్రపంచాన్ని తయారు చేసేవారు కొద్దిమంది మిగిలి ఉంటారు. మనం కూడా వెళ్తాము, మళ్ళీ ఎక్కడైతే విజయాన్ని పొందుతామో, అక్కడ జన్మ జరుగుతుంది. భారత్ లోనే విజయం పొందడం జరుగుతుంది, మిగిలిన వారందరూ అంతమైపోతారు. రాజులు మొదలైనవారు, ఎవరైతే ధనవంతులుగా ఉంటారో - వారు మిగిలి ఉంటారు, వారి వద్ద మనం జన్మ తీసుకుంటాము. మళ్ళీ మనం సృష్టికి యజమానులుగా అవుతాము. ఇది అర్థం చేసుకోవడానికి విశాల బుద్ధి కావాలి.

గీతము:- నయనహీనులకు దారిని చూపించండి ప్రభూ... (నయన్ హీన్ కో రాహ్...)

ఓంశాంతి. పిల్లలు పాటను విన్నారు. ఓ ప్రభూ, మేము అంధులము అని అంటారు. ప్రతి ముంగిటా, అడుగడుగునా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. తమకు తామే చెప్పుకుంటారు, మేము అంధుల సంతానము, అంధులము, ఓ ప్రభూ రండి. గురువుల వద్ద, మందిరాల వద్ద, నదుల వద్ద ఎదురుదెబ్బలు తింటూ ఉంటారు. మనకు వారు తండ్రి అని అర్థమైతే తెలియదు. ప్రభువుకు కూడా అనేక పేర్లు ఇచ్చేసారు. నిరాకారుడు, నామ-రూపాలకు అతీతమైనవారు అని అంటారు. ఇప్పుడు నామ-రూపాలకు అతీతమైన వస్తువైతే ఏదీ ఉండదు. మీరంటారు, పరమపిత పరమాత్మ ఎప్పుడైనా నామ-రూపాలకు అతీతంగా ఉండగలరా ఏమిటి? మనుష్యులు ఇదైతే తమంతట తామే, మేము అంధులము అని పాడుతూ ఉంటారు. తండ్రి వచ్చి ఎప్పుడైతే మార్గాన్ని చెప్తారో, అప్పుడు నేత్రవంతులుగా అవుతారు. తండ్రి ఎవరైతే జ్ఞానసాగరుడు ఉన్నారో, వారు పిల్లలైన మిమ్మల్ని చదివిస్తారు, ముక్తి-జీవన్ముక్తి యొక్క మార్గాన్ని చెప్తారు. మిగతా సాధువులు-సత్పురుషులు, సన్యాసులు ముక్తి-జీవన్ముక్తి యొక్క మార్గాన్ని చెప్పలేరు. కనుక వారిని గురువు అని ఎలా అనగలరు. డ్రామాలో వారి పాత్ర, భారత్ ను పవిత్రతతో నిలబెట్టడము. పవిత్రంగా అయితే ఉంటారు కానీ జ్ఞాన-యోగాలతో పవిత్రంగా అవ్వరు. మందులు తీసుకుని ఇంద్రియాలను నిర్జీవంగా చేస్తారు, ఇందులో ఎటువంటి శక్తి లేదు. ఎప్పుడైతే గృహస్థ వ్యవహారంలో ఉంటూ లేదా స్త్రీ-పురుషులు ఇరువురూ స్వయంవరాన్ని రచించి వివాహం చేసుకొని, పవిత్రంగా ఉంటారో, అప్పుడు శక్తి లభిస్తుంది. వారిని బాలబ్రహ్మచారీ యుగళులు అని అంటారు. ఇక్కడ కూడా తండ్రి నుండి బలం లభిస్తుంది. పరమపిత పరమాత్మనే వచ్చి పవిత్ర మార్గాన్ని స్థాపన చేస్తారు. సత్యయుగంలో దేవీ-దేవతలు, పవిత్ర ప్రవృత్తి మార్గానికి చెందినవారిగా ఉండేవారు. వారికి పవిత్రంగా ఉన్నా కూడా, పిల్లలు ఉండేవారు. మనుష్యులకు ఇది తెలియదు, పరమపిత పరమాత్మ ఎలా కూర్చొని వారికి శక్తిని ఇస్తారు, వారు ఇళ్ళు-వాకిళ్ళలో ఉంటూ కూడా వివస్త్రగా అవ్వరు. ఈ దుశ్శాసనుడు నన్ను వివస్త్రగా చేస్తున్నాడని ద్రౌపది పిలిచారు, అలా ఇక్కడ కూడా చాలా మంది పిల్లలు పిలుస్తారు. ఇప్పుడు పరమాత్మ వచ్చి 21 జన్మల కోసం వివస్త్రగా అవ్వడం నుండి రక్షిస్తారు. ద్రౌపది ఏమి ఒక్కరు కారు, మీరందరూ ద్రౌపదులు. పిల్లలైన మీకు శిక్షణ లభిస్తుంది - పతి మిమ్మల్ని కొట్టినా కానీ మీరైతే సహనం చేయాలి ఎందుకంటే పవిత్రంగా అవ్వకుండా మీరు పవిత్ర ప్రపంచానికి యజమానులుగా అయితే అవ్వలేరు. కల్ప-కల్పము మాతలైన మీరే శివ శక్తులుగా అయ్యారు. జగదంబ సరస్వతి సింహంపై స్వారీ చేసినట్లు చూపిస్తారు, ఈ మహిమ కూడా మీదే. ఇది ఉన్నదే పతిత ప్రపంచము లేదా ఆసురీ ప్రపంచము. పావన ప్రపంచము అనగా ఈశ్వరీయ ప్రపంచము. కనుక రాముడు వచ్చి రామ రాజ్యాన్ని స్థాపన చేస్తారు. పవిత్రత మొదటిది. కామ వికారము ఎంత శక్తివంతమైనది. మంచి-మంచి మనుష్యులు కూడా - ఎవరైనా పవిత్రంగా ఉండగలగడము అసంభవము అని అనేస్తారు. అరే, సత్యయుగంలో దేవీ-దేవతలు సంపూర్ణ నిర్వికారులుగా ఉండేవారు. మీరు సర్వగుణ సంపన్నులు, మేము నీచులము, పాపులము అని మీరు మహిమను పాడుతారు. మరి వారిని తయారుచేసేవారు ఎవరో ఉంటారు కదా. తండ్రి సంగమయుగంలో వచ్చి సత్యయుగం యొక్క స్థాపన చేసారు. తండ్రే వచ్చి ఆసురీ ప్రపంచాన్ని దైవీ ప్రపంచంగా చేస్తారు. మనుష్యులైతే, పతితులు అన్నదాని అర్థాన్ని కూడా అర్థం చేసుకోరు. అరే, మేమందరము పతితులుగా ఉన్నాము, ఓ పతితపావనా రండి అని మీరు పిలుస్తారు. భారత్ పవిత్రంగా ఉన్నప్పుడు

డబల్ కిరీటధారిగా ఉండేది. ఇప్పుడు మీకు ప్రతి ఒక్కరి జీవిత కథ గురించి కూడా తెలుసు. ఇప్పుడు మీరు తండ్రికి చెందినవారిగా అయ్యారు. మీకు గాడ్ ఫాదర్ మాత్రమే బుద్ధిలో గుర్తుకొస్తారు. ఆ తండ్రి నిరాకారుడు, పరంధామంలో నివసించేవారు. అటువంటి తండ్రి గురించి అస్సలు తెలియదు. మనుష్యులు ఈ సమయంలో చాలా దుఃఖితులుగా ఉన్నారు. మృత్యువంటే ఎంత భయముంటుందో చూడండి. ఇప్పుడు తండ్రి అంటారు, మృత్యువు ఎదురుగా నిలబడి ఉంది. మొదట రక్తపు నదులు ప్రవహిస్తాయి, తర్వాత పాల నదులు ప్రవహిస్తాయి.

ఇప్పుడు తండ్రి మిమ్మల్ని విషయ సాగరం నుండి బయటకు తీసి క్షీర సాగరంలోకి తీసుకువెళ్తారు. లక్ష్మీ-నారాయణులు, క్షీర సాగరమైన సత్యయుగంలో ఉంటారు. ఇక్కడైతే పాలు తాగడానికి కూడా లభించవు, పౌడర్ లభిస్తుంది. సత్యయుగంలో ఏ వస్తువు యొక్క లోటు ఉండదు. తప్పకుండా భారత్ మొదట స్వర్గంగా ఉండేది, ఇప్పుడు నరకంగా ఉంది. ఒకరినొకరు కాటు వేసుకుంటూ ఉంటారు. ముఖము మనుష్యుల వలె ఉంది కానీ నడవడిక అశుద్ధంగా ఉంది. పరస్పరంలో గొడవపడుతూ-కొట్లాడుకుంటూ ఉంటారు. ఇది ఉన్నదే పాపాత్ముల ప్రపంచం అన్నప్పుడు సదాచారులు ఎక్కడి నుండి వచ్చారు. ఎవరైనా దాన-పుణ్యాలు చేస్తే, సదాచారులు అయిపోతారా ఏమిటి? ఇప్పుడైతే అందరూ రావణుని మతంపై ఉన్నారు. దేవతలు ఎంత పవిత్రంగా, సుఖమయంగా ఉండేవారు. రామ రాజ్యము మరియు రావణ రాజ్యము అని దేనినంటారు, ఇది కూడా భారతవాసులకు తెలియదు. రామ రాజ్యం కావాలని కోరుకుంటారు, కానీ దానిని ఎవరు స్థాపన చేస్తారు అన్నది తెలియదు. ఈ సమయంలో మనుష్యులకు ఏ ధనాన్ని ఇచ్చినా, దానితో పాపమే చేస్తారు ఎందుకంటే ఇది ఉన్నదే పాపాత్ముల ప్రపంచము. ఇప్పుడు మీరు తండ్రి మతంపై నడుచుకోవాలి. మేమైతే తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకునే తీరుతాము అని మీరు భావిస్తారు. కానీ ఈ అంతిమ జన్మ పవిత్రంగా అవ్వండి, 63 జన్మలు మీరు వికారాల్లోకి వెళ్ళారు. ఇప్పుడు ఒక్క జన్మ పవిత్రత యొక్క సహాయం చేయండి, అందుకే పవిత్రంగా ఉండాల్సి ఉంటుంది. కృష్ణుడు తెల్లగా ఉండేవారు, మళ్ళీ కామ చితిపై కూర్చోవడం వలన ఇప్పుడు నల్లగా అయిపోయారు. మళ్ళీ జ్ఞాన చితిపై కూర్చోవడం ద్వారా తెల్లగా, స్వర్గానికి యజమానులుగా అవుతారు. మీరే దేవతలుగా ఉండేవారు, ఇప్పుడు అసురులుగా అయ్యారు. ఇది పూజ్యుల నుండి మళ్ళీ పూజారులుగా అయ్యే చక్రము. సన్యాసులు, ఆత్మనే పరమాత్మ అని అంటారు. రాత్రికి-పగలుకు ఉన్నంత తేడా అయిపోయింది. డ్రామానుసారంగా అందరూ పడిపోవాల్సిందే. ఇప్పుడు మీకు గురువులకే గురువు, పతులకే పతి, అనంతమైన తండ్రి లభించారు, కావున వారి శ్రీమతంపై నడుచుకోవాలి. పరమపిత పరమాత్మనైతే నమ్ముతారు కదా. శివజయంతిని కూడా జరుపుకుంటారు కానీ శివబాబా వచ్చి ఏం చేసారు, ఎలా చేసారు అన్నది అర్థం చేసుకోరు. సోమనాథునిది ఇంత పెద్ద మందిరం తయారుచేసారు. తప్పకుండా భారత్ లోనే వచ్చారు. ఎలా వచ్చారో, ఏమి చేసారో, ఏమీ చెప్పలేకపోతారు. ఇది కూడా పరంపరగా నడుస్తూ వస్తుంది. గంగా మేళా, కుంభ మేళా పరంపరగా నడుస్తూ వచ్చాయని అంటారు. ఇవన్నీ తప్పుగా చెప్తారు. సత్యయుగము నుండే ప్రపంచం పతితంగా ఉండేదా ఏమిటి? ఏదైతే చెప్తారో, దాని అర్థాన్ని ఏమీ అర్థం చేసుకోరు. దీనిని భక్తి మార్గము అని అంటారు. క్రైస్టు వచ్చారు, మళ్ళీ ఎప్పుడొస్తారు? ఎవరికీ తెలియనే తెలియదు. ప్రదర్శనీలో మీరు వేలాది మందికి అర్థం చేయిస్తారు, అయినా కూడా కోట్లాదిమందిలో ఏ ఒక్కరో వెలువడుతారు.

ఇప్పుడు మీరు అనంతమైన తండ్రి నుండి అనంతమైన వారసత్వాన్ని పొందుతారు. ఇప్పుడు ప్రపంచం మారుతుందని మీకు తెలుసు. మేము సన్యాసులకు కూడా పవిత్రంగా ఉండి చూపిస్తామని మీరంటారు. మున్ముందు వారు కూడా ఒప్పుకుంటారు - వీరికి శిక్షణ ఇచ్చేవారు పరమపిత పరమాత్మ అని. మీరు కేవలం ఇది ఋజువు చేసి చెప్పండి - తండ్రి సర్వవ్యాపి కాదు, గీతను శ్రీకృష్ణుడు వినిపించలేదు అని. అప్పుడు ఒక్కసారిగా వారి గౌరవ-మర్యాదలు సమాప్తమైపోతాయి. ఇదంతా చివర్లో జరుగుతుంది. పిల్లలైన మీరు ఇప్పుడు అర్థం చేసుకున్నారు, పరమపిత పరమాత్మ మనకు తండ్రి. మొదట సూక్ష్మవతనంలో బ్రహ్మా-విష్ణు-శంకరుల - ఈ రచనను రచిస్తారు. బ్రహ్మా ప్రజాపిత. బ్రహ్మానే బ్రాహ్మణులకు జన్మనిస్తారు. బ్రాహ్మణ వర్ణము అన్నింటికన్నా ఉన్నతమైనది. బ్రాహ్మణులు శివబాబా యొక్క ముఖవంశావళి. వారు కుఖవంశావళి. తండ్రి శ్రీమతంపై నడవడంతో మీరు పవిత్రంగా అవ్వనున్నారు. దేహధారులను మర్చిపోవాలి. ఇందులో శ్రమ ఉంది కదా. ఇప్పుడు నాటకం పూర్తి అవుతుంది. పాత్రధారులు ఎవరైతే ఉన్నారో, వారందరూ వెళ్ళిపోతారు. కొద్దిమంది మాత్రమే మిగులుతారు. రాముడు వెళ్ళిపోయారు, రావణుడు వెళ్ళిపోయాడు... ఇక ఎవరు మిగులుతారు? ఇరువైపులా కొద్ది-కొద్ది మందే మిగులుతారు. మిగిలినవారంతా తిరిగి వెళ్ళిపోతారు. భవనాలు మొదలైనవి నిర్మించేవారు, శుభ్రము చేసేవారు కూడా మిగిలి ఉంటారు. సమయం పడుతుంది కదా. మనము కూడా వెళ్ళిపోతాము. మీకు రాజ్యములో జన్మ లభిస్తుంది. వాళ్ళు అయితే శుభ్రము చేస్తారు. బాబా

అన్నారు, ఎక్కడైతే విజయం పొందుతారో, అక్కడ జన్మ జరుగుతుంది. భారత్ లోనే విజయం పొందుతారు. మిగిలిన వారందరూ అంతమైపోతారు. రాజులు మొదలైనవారు, ఎవరైతే ధనవంతులుగా ఉంటారో, వారు మిగులుతారు. వారి వద్ద మీరు జన్మ తీసుకుంటారు. మొత్తం సృష్టికి మీరు మళ్ళీ యజమానులుగా అవ్వాలి. ఇక్కడి ధన-సంపదలు ఏవీ అక్కడ మీకు పనికి వస్తాయని కాదు. ఇక్కడి ఆస్తి పైసకు కూడా కొరగానిది. అక్కడ అంతా కొత్తదిగా అవుతుంది. వజ్ర-వైఢూర్యాల గనులు నిండిపోతాయి, లేదంటే మహళ్ళు ఎక్కడి నుండి తయారవుతాయి. ఇది అర్థము చేసుకునేందుకు ఎంత బుద్ధి కావాలి.

పిల్లలైన మీరిప్పుడు డబల్ అహింసకులుగా అవుతారు. మీకు తెలుసు, మనము ఎలాంటి హింసను కూడా చేయలేము. ఇక్కడైతే డబల్ హింస ఉంది. సత్యయుగంలోనైతే హింస ఉండనే ఉండదు. దానినే స్వర్గమని అంటారు. తండ్రి అంటారు - ఈ జ్ఞానం షావుకార్లకు కష్టమని మీరు భావిస్తారు కదా. తండ్రి పేదల పెన్నిధి. శివబాబా అయితే దాత. ఇక్కడి ఇళ్ళు మొదలైనవన్నీ మీ కోసమే. విశ్వానికి యజమానులుగా మిమ్మల్నే చేస్తాను. కావున నేను కొత్త ఇంటిలో ఎందుకు కూర్చోవాలి? ఈ బాబా అంటారు - నేనైతే కూర్చోను. బాబా అంటారు, నేను కూర్చోను అన్నప్పుడు నీవు ఎలా కూర్చుంటావు. శివబాబా అంటారు - నేను అభోక్తను (ఏమీ స్వీకరించనివాడిని), అసోచత (ఆలోచనా రహితుడిని). అభోక్త, అసోచత అన్న పదాలకు అర్థమేమిటి - ఇది కూడా మీకు తెలుసు. అచ్ఛా!

మధురాతి మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఇప్పుడు నాటకం పూర్తవుతుంది, తిరిగి ఇంటికి వెళ్ళాలి, అందుకే పావనంగా తప్పకుండా అవ్వాలి. ఏ దేహధారినీ స్మృతి చేయకూడదు.

2. తండ్రి నుండి బలం తీసుకుని ఈ అంతిమ జన్మలో స్త్రీ-పురుషులు కలిసి ఉంటూ కూడా పవిత్రంగా అయ్యి చూపించాలి. అనంతమైన తండ్రి లభించారు కనుక వారి శ్రీమతంపై తప్పకుండా నడుచుకోవాలి.

వరదానము:- తమ దేవతా సంస్కారాలను ఇమర్జ్ చేసి దివ్యతను అనుభవం చేసే వ్యర్థము నుండి ఇన్నోసెంట్ గా, అవిద్యా స్వరూప భవ

ఎప్పుడైతే పిల్లలైన మీరు మీ సత్యయుగీ రాజ్యంలో ఉండేవారో, అప్పుడు వ్యర్థము లేక మాయ నుండి ఇన్నోసెంట్ గా (ఏమీ తెలియనివారిగా) ఉండేవారు, అందుకే దేవతలను సెయింట్ లేక మహాన్ ఆత్మ అని అంటారు. కావున మీ ఆ సంస్కారాలనే ఇమర్జ్ చేసుకుని వ్యర్థము విషయంలో అవిద్యా స్వరూపులుగా అవ్వండి. సమయము, శ్వాస, మాట, కర్మ అన్నింటిలో వ్యర్థము యొక్క అవిద్య అనగా ఇన్నోసెంట్. ఎప్పుడైతే వ్యర్థము యొక్క అవిద్య ఉంటుందో, అప్పుడు దివ్యత స్వతహాగా మరియు సహజంగా అనుభవమవుతుంది. అందుకే, ఇలా ఆలోచించకండి, పురుషార్థమైతే చేస్తున్నాము కదా అని - కానీ పురుష్ గా అయి ఈ రథం ద్వారా కార్యాన్ని చేయించండి. ఒకసారి చేసిన పొరపాటు మరోసారి రిపీట్ అవ్వకూడదు.

స్లోగన్:- ఎవరైతే ముళ్ళ మధ్యన ఉంటూ కూడా అతీతంగా మరియు ప్రియంగా ఉంటారో, వారే ఆత్మిక గులాబీలు.

మాతేశ్వరిగారి అమూల్యమైన మహావాక్యాలు

మనము ఆత్మలము అన్నదానికి ఋజువేమిటి? అని చాలామంది మనుష్యులు ప్రశ్న అడుగుతారు - ఇప్పుడు దీనిపై అర్థం చేయించడం జరుగుతుంది - ఆత్మనైన నేను ఆ పరమాత్మ సంతానాన్ని అని అంటారు, ఇప్పుడిది తమను తాము ప్రశ్నించుకోవాల్సిన విషయము. మనము మొత్తం రోజంతటిలో ఏదైతే నేను, నేను అని అంటూ ఉంటామో, అది ఏ శక్తి మరియు ఎవరినైతే మనం స్మృతి చేస్తూ ఉంటామో, వారు మనకు ఏమవుతారు? ఎప్పుడైనా ఎవరినైనా గుర్తు చేస్తున్నామంటే, తప్పకుండా ఆత్మలమైన మనకు వారి ద్వారా ఏదో కావాలి. ప్రతి సమయము వారి స్మృతి ఉండడంతోనే మనకు వారి ద్వారా ప్రాప్తి కలుగుతుంది. చూడండి, మనుష్యులు ఏం చేసినా, మనసులో ఏదో ఒక శుభ

కోరిక తప్పకుండా ఉంటుంది. కొందరికి సుఖం యొక్క, కొందరికి శాంతి యొక్క కోరిక ఉంటుంది. కనుక ఎప్పుడైతే కోరిక ఉత్పన్నమవుతుందో, అప్పుడు తప్పకుండా ఎవరో తీసుకునేవారు ఉంటారు మరియు ఎవరి ద్వారానైతే ఆ కోరిక పూర్తి అవుతుందో, వారు తప్పకుండా ఇచ్చేవారిగా ఉంటారు. అందుకే వారిని గుర్తు చేసుకోవడం జరుగుతుంది. ఇప్పుడు వారెవరు అనే రహస్యాన్ని పూర్తి రీతిలో అర్థం చేసుకోవాలి. ఈ మట్లాడే శక్తి అయిన నేను, స్వయం ఆత్మను. నా ఆకారము జ్యోతిర్బిందువు వలె ఉంటుంది. ఎప్పుడైతే మనుష్యులు స్థూల శరీరాన్ని విడిచిపెడతారో, అప్పుడు అది బయటకు వెళ్ళిపోతుంది. ఈ నేత్రాలకు కనిపించదు, దీని ద్వారా ఆత్మకు స్థూలమైన ఆకారము లేదని ఋజువవుతుంది కానీ ఆత్మ వెళ్ళిపోయిందని మనుష్యులు తప్పకుండా రియలైజ్ అవుతారు. కనుక మనము దానిని ఆత్మ అనే అంటాము. ఆత్మ జ్యోతి స్వరూపము కావున తప్పకుండా ఆ ఆత్మకు జన్మనిచ్చే పరమాత్మ రూపం కూడా ఆత్మ రూపం వలె ఉంటుంది. ఎవరు ఎలా ఉంటే, వారు ఎవరికైతే జన్మనిస్తారో, వారు కూడా అలాగే ఉంటారు. మరి ఆత్మలైన మనము ఆ పరమాత్మను సర్వ ఆత్మలలో 'పరమ' అని ఎందుకంటాము? ఎందుకంటే వారిపై ఎటువంటి మాయ యొక్క ప్రభావము ఉండదు. ఇకపోతే ఆత్మలమైన మనపై మాయ యొక్క ప్రభావము తప్పకుండా పడుతుంది ఎందుకంటే మనము జనన-మరణాల చక్రంలోకి వస్తాము. ఇది ఆత్మకు మరియు పరమాత్మకు మధ్యనున్న వ్యత్యాసము. అచ్ఛా - ఓం శాంతి.